ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14.07.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజాహిత కార్యక్రమాలను ప్రోత్సహించడంలో మీడియా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. గత నాలుగేళ్లలో దేశంలో దాదాపు 8 కోట్ల కొత్త ఉద్యోగాలు కల్పించామని నిరుద్యోగం పేరిట అవాస్తవాలను ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాల నోటికి దీంతో తాళం పడిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. నాగాలాండ్, ఒడిశా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది..

4. ఈరోజు హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగే ఐదవదైన , చివరి టి- 20 మ్యాచ్‌లో భారత్ - జింబాబ్వేతో తలపడుతుంది.

**PM - MEDIA**

ప్రజాహిత కార్యక్రమాలను ప్రోత్సహించడంలో మీడియా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని గురించి ప్రస్తావిస్తూ మోదీ ఈ కార్యక్రమం అంకర్జాతీయ స్థాయిలో గుర్తించబడిందని, దీనిని సామూహిక ఉద్యమంగా మార్చడంలో మీడియా దోహదపడుతుందని అన్నారు. రానున్న 25 సంవత్సరాల వి కసిత్ భారత్ సాధనలో - వార్తా పత్రికలు, మీడియా పాత్ర ఎంతైనా ఉందని పునరుద్ఘాటించారు. ఇటువంటి చర్యల ద్వారా మీడియా బలం ప్రజలకు తెలుస్తుందని చెప్పారు . ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లో ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ టవర్స్ ను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో మోదీ ప్రసంగిస్తూ.... చాలా మీడియా హౌజ్‌లు డిజిటల్ వ్యవస్థను కలిగి ఉన్నాయని , భారతీయ దృక్పథాన్ని మీడియా

ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బైస్ , ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే , ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడన్వీస్ , అజిత్ పవార్ , INS అధ్యక్షుడు రాకేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

**NSD**

**PM - JOB CREATION**

గత నాలుగేళ్లలో దేశంలో దాదాపు 8 కోట్ల కొత్త ఉద్యోగాలు కల్పిం చామని నిరుద్యోగం పేరిట అవాస్తవాలను ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాల నోటికి దీంతో తాళం పడిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఉపాధి గణాంకాలపై ఆర్‌బిఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను ప్రస్తావిస్తూ మోదీ.... దేశంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవసరమని, తమ ప్రభుత్వం ఈ దిశగా కృషి చేస్తోందని మోదీ అన్నారు. ముంబయిలోని గోరేగావ్ సబర్బ్‌లో రోడ్డు , రైల్వే, ఓడరేవు రంగాల్లో 29 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేసిన సందర్భంగా ప్రధాన మంత్రి ఈ విషయం చెప్పారు. బూటకపు కథనాలను ప్రచారం చేసేవారు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి , దేశాభివృద్ధికి శత్రువులని మోదీ అన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం - స్థిరత్వానికి, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుం దని, చిన్న , పెద్ద పెట్టుబడిదారులను ఎన్‌డిఏ ప్రభుత్వం స్వాగతిస్తుందని మోదీ చెప్పారు. మహారాష్ట - పరిశ్రమలు, వ్యవసాయం, ఆర్థిక రంగాలలో ముందున్నందున - వికసిత్ భారత్‌లో కీలక పాత్ర పోషించగలదని అన్నారు. మహారాష్ట్రను ప్రపంచంలో పెద్ద ఆర్థిక శక్తి కేంద్రంగా మార్చడం , ముంబైని గ్లోబల్ ఫిన్‌టెక్ క్యాపిటల్‌గా చేయడం త మ ధ్యేయమని ప్రధాన మంత్రి అన్నారు. ముంబై, ఆ చుట్టు పక్కల ప్రాంతాలలో కల్పించే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నగరం కనెక్టివిటీని పెంచుతాయని , ఇది మెరుగైన సౌకర్యాలతో పాటు మహిళలకు భద్రతను కల్పిస్తుందని మోదీ అన్నారు. పాల్ఘర్‌లోని దహానులో 76 వేల కోట్ల రూపాయల వధవన్ పోర్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని , దీని ద్వారా 10 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని నరేంద్రమోదీ తెలియజేశారు.

**NSD**

**EVE – BY POLLS OVERALL**

ఇటీవల 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలకు సంభందించి అత్యధిక స్థానాలు ఇండి కూటమికి దక్కాయి. కాంగ్రెస్ పార్టీ, తృణముల్ కాంగ్రెస్ పార్టీలు చెరో నాలుగు సీట్లలో గెలుపొందగా, బిజెపి రెండు సీట్లలో విజయం సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకె అభ్యర్థి ఒక్కొక్క స్థానాల్లో గెలుపొందాయి. బీహార్ లోని రూపాలీ అసెంబ్లీ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి శంకర్ సింగ్ తన ప్రత్యర్థి, జెడియు అభ్యర్థి కళాధర్ ప్రసాద్ మండల్ పై 8 వేల 246 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. పంజాబ్ లోని జలంధర్ వెస్ట్ రిజర్వ్డ్ స్థానంలో అధికార ఆమ్ఆద్మీ పార్టీ అభ్యర్థి మొహిందర్ బగత్ విజయం సాధించారు. హిమాచల్ ప్రదేశ్ లో డెహ్రా స్థానంలో ఇద్దరు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, ఒక బిజెపి అభ్యర్థి గెలుపొందారు. కమలేష్ ఠాకూర్, పశ్చిమ బెంగాల్ లో అధికార తృణముల్ పార్టీ అభ్యర్థులు నలుగురు రాయ్ గంజ్, రాణా ఘుట్ దక్షిణ్, భాగ్ ధాలాలో గెలుపొందారు.    అలాగే తమిళనాడులోని విక్రవంది అసెంబ్లీ స్థానంలో డిఎంకె అభ్యర్థి అన్నియూర్ శివ అధిక మెజార్టీతో గెలుపొందారు. ఉత్తరాఖండ్ లోని భద్రీనాథ్, మంగ్లౌర్ అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. మధ్య ప్రదేశ్ లోని అమర్ వారా అసెంబ్లీ స్థానాల్లో బిజెపి అభ్యర్థి కమలేష్ ప్రతాప్ షా గెలుపొందారు.

**NSD**

**EVE SHAH - VIBRANT VILLAGE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా న్యూఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో వైబ్రెంట్ విలేజ్ పథక అమలును సమీక్షించారు. ఈ సమావేశంలో అమిత్ షా మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సరిహద్దు గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి వుందని అన్నారు. సరిహద్దు గ్రామాల నుండి వలసలను తగ్గించడానికి అక్కడ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు ఈ గ్రామాల అనుసంధానత పెంచడం అత్యంత అవసరమని అమిత్ షా పేర్కొన్నారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, సైన్యం సహకార సంస్థలతో కలిసి స్థానికి వ్యవసాయ, హస్తకళ ఉత్పత్తుల కొనుగోలు ప్రోత్సహించాలని అమిత్ షా సూచించారు. అలాగే ఆర్మీ, సిఎ పిఎఫ్ బలగాలు సరిహద్దు గ్రామాల ప్రజలకు ఆరోగ్య రక్షణ సౌకర్యాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అమిత్ షా

అన్నారు. ఉపాధి కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం 600 ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిందని, వైబ్రెంట్ విలేజ్ పథకం కింద 136 సరిహద్దు గ్రామాలకు గానూ 113 గ్రామాల్లో 2,420 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లను నిర్మిస్తున్నామని అమిత్ షా ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో హోం శాఖ కార్యదర్శి, సీనియర్ అధికారులు, బార్డర్ మేనేజ్ మెంట్ డైరెక్టర్ జనరల్, ఇండో టిబెటన్ సరిహద్దు పోలీసులు పాల్గొన్నారు.

**NSD**

**IMD-WEATHER**

నాగాలాండ్, ఒడిశా, చత్తీస్‌గఢ్‌లో ఈరోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం వరకు మధ్య మహారాష్ట్రలోని కొంకణ్ , గోవా, కరకట్ట ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని కూడా పేర్కొంది. ఈరోజు, రేపు కర్ణాటకలో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. తెలంగాణ, మరఠ్వాడా, విదర్భలో రేపు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా ఆ శాఖ పేర్కొంది.

**NSD**

**INDIA-ZIMBABWE-T20**

ఈరోజు హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగే ఐదవ ది, చివరి T20 మ్యాచ్‌లో భారత్ - జింబాబ్వేతో తలపడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు గంటలకు ప్రారంభమవుతుంది. ఇప్పటికే జింబాబ్వేపై టీమిండియా 3-1 పాయింట్ల ఆధిక్యంలో ఉంది. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కొన్న తర్వాత , జింబాబ్వే జట్టుపై వరుసగా విజయాలు నమోదు చేసింది. నిన్న జరిగిన సిరీస్‌లో ని నాలుగో మ్యాచ్‌లో భారత్ 10 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. భారత జట్టు కేవలం 15.2 ఓవర్లలో వికెట్లేమి నష్టపోకుండా లక్ష్యాన్ని ఛేదించారు. 93 పరుగులతో నాటౌట్ గా నిలిచిన యశస్వి జైస్వాల్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

**NSD**

**SHUKLA MP-I 14.07.2024**

**PM - MEDIA**

Prime Minister Narendra Modi has said that the media should support the government in promoting citizen-friendly initiatives. Citing the example of environment-conservation initiative 'Ek Ped Maa Ke Naam', Mr Modi informed that the initiative has been praised at the global level, and said that the media ccan help in making it a mass movement. He underlined the role of newspapers and magazines in the next 25-year journey to Viksit Bharat and appreciated the media stating that it makes people aware of their strength. He was addressing a gathering after inaugurating the Indian Newspaper Society Towers at the Bandra Kurla Complex in Mumbai.

Prime Minister said that since most media houses have digital editions, they should try to come up with versions in international languages and take the Indian perspective to a global level.

Maharashtra Governor Ramesh Bais, Chief Minister Eknath Shinde, Deputy Chief Minister Devendra Fadanvis and Ajit Pawar, along with INS President Rakesh Sharma, were present on this occasion. The INS Secretariat at Bandra Kurla Complex is a centrally air-conditioned building with 14 floors with 275 car parking facility. It has approximately 1 lakh 80 thousand sq. ft. of area. At present, various medium and Big Member Publications who applied for space, have been allotted office Units in the building. Mr. Raja Aederi who has to his credit buildings like Pravasi Bharatiya Kendra, CBI Headquarters, Hotel Le Meridian in New Delhi, Lalit Hotel and the Mantralaya in Mumbai was the Chief Architect of this project.

**CB/C PRARTHANA/MUMBAI/MAIL/0346**

**SHUKLA MP-I 14.07.2024**

**PM - JOB CREATION**

Prime Minister Narendra Modi has said that creation of eight crore new jobs in the last three to four years has silenced those spreading fake narratives about unemployment. Quoting a recent RBI report on employment figure, Mr Modi said, skill development and employment are needed in the country and his government is working in this direction. Prime Minister said this while speaking at an event in Mumbai's Goregaon suburb, where he inaugurated and laid the foundation stone of projects worth 29,000 crore rupees in road, railway, and port sectors. Mr Modi said, those who spread fake narratives are enemies of investment, infrastructure development and the country's growth. Prime Minister asserted that NDA government continues to prioritise stability and growth and small and big

investors have welcomed the NDA's third term with enthusiasm. Mr Modi said, Maharashtra has a glorious history, a capable present and the dream of a prosperous future. He said, it is the state that has a critical role to play in Viksit Bharat as it has power of industry, agriculture and finance sector. Prime Minister said, his aim is to make Maharashtra the world's big financial powerhouse and to make Mumbai a global fintech capital. Mr Modi pointed out that the upcoming infrastructure projects in and around Mumbai will boost connectivity of the city with nearby areas, which ensures better facilities as well as safety for women. He said, Centre has also approved 76,000 crore rupees Vadhavan port in Dahanu in Palghar, which will generate 10 lakh jobs.

**CHIRAG/Various Sources/0445**

**SHUKLA MP-I 14.07.2024**

**EVE SHAH - VIBRANT VILLAGE**

Union Home Minister Amit Shah today reviewed the implementation of the Vibrant Villages Programme at a high-level meeting in New Delhi. During the meeting, Mr Shah said, under the leadership of Prime Minister Narendra Modi, government is committed to the all-round development of the border villages. Mr Shah stressed on the need to provide employment opportunities to local residents and increase connectivity with villages to prevent migration from these border villages.

The Minister said that Central Armed Police Forces and Army deployed around the border villages should encourage purchase of local agricultural and handicraft products through cooperatives. He said that the healthcare facilities of the Army and CAPFs should be regularly made available to benefit the residents of nearby villages. He said, more than six hundred projects have been sanctioned by the Central government for employment generation in these villages.

Under the Vibrant Villages Programme scheme, 136 border villages are being provided connectivity through 113 all-weather road projects at a cost of two thousand 420 crore rupees. Appropriate steps are also being taken to ensure financial inclusion in all these villages and India Post-Payment Banks are also being facilitated there. The meeting was attended by senior officers of the Ministry of Home Affairs including the Union Home Secretary, Secretary, Border Management and Director General, Indo Tibetan Border Police (ITBP).

**IMD-WEATHER**

IMD has forecast very heavy rainfall in Nagaland, Odisha and Chhattisgarh today. It said, extremely heavy rainfall is expected in Konkan, Goa, ghat areas of Madhya Maharashtra till Tuesday. IMD has forecast extremely heavy rainfall in Coastal Karnataka and South Interior Karnataka today and tomorrow. Telangana, Marathwada and Vidarbha likely to witness very heavy rainfall tomorrow.

**CB/ANUPAM/0400**

**SHUKLA MP-II 14.07.2024**

**INDIA-ZIMBABWE-T20**

In Cricket, India will face Zimbabwe in the fifth and final T20I match of the series at Harare Sports Club today. The match will begin at 4:30 PM IST. Team India are already having a winning lead of 3-1 over the hosts. After facing defeat in the very first match of the series, the Shubman Gill led men in blue pulled things in their favour against Sikander Raza's young Zimbabwe team. Earlier, in the fourth match of the series played yesterday, India registered a huge victory by 10 wickets in a one-sided encounter with Zimbabwe. Team India invited the hosts to bat first in Harare and restricted them at 152 runs for seven wickets in stipulated 20 overs. In response to this, Indian openers managed to chase the target alone in just 15.2 overs. Yashasvi Jaiswal got Man of the Match award for his 93 run knock. For India, seamer Tushar Deshpande made his international debut and also took one wicket.

**CHIRAG/NET/0418**